**రిపోర్టర్లు కావలెను**

కందనవోలు తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి జిల్లాలలో పనిచేయుటకు కర్నూలు,నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి వైఎస్ఆర్, తిరుపతి చిత్తూరు జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, ఇంచార్జులుగా పనిచే యుటకు రిపోర్టర్లు కావలెను...

ఆసక్తిగలవారు సంప్రదించండి



ఎడిటర్ : కె.శ్రీనివాసులు

98665 84957

# కందనవోలు

వాయిస్

తెలుగు దినపత్రిక





PUBLISHED FROM కర్నూలు నంద్యాల కడప అన్నమయ్య అనంతపురం సత్యసాయి చిత్తూరు తిరుపతి నెల్లూరు గుంటూరు ఒంగోలు విజయవాడ అమరావతి విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం తెలంగాణ హైదరాబాద్ జోగులాంబ గద్వాల

గురువారం 01-05-2025 సంపుటి : 06 సంచిక : 330 పేజీలు : 8 వెల : రూ 4-00


## సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి

ఉన్నతాధికారులు, మంత్రులతో సీఎం టెలికాన్ఫరెన్స్

క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశం

గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణ

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.3 లక్షల సాయం

మృతుల కుటుంబాల్లో ఒకరికి దేవాదాయ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ముఖ్యమంత్రి



అమరావతి, ఏప్రిల్ 30 : సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ. 3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.మరోవైపు, గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు భయాందోళనలు చెందకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సింహాచలం అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి..



గోడ కూలడంతో ఎనిమిది మంది భక్తులు మృతి



అమరావతి, ఏప్రిల్ 30 : ఏపీ విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటు చేసుకున్నది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గూడకూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బుధవారం వేకువ జామున 2.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకున్నది. సింహాచలంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. సింహగిరి బస్టాప్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కుప్పకూలింది. ఈదురుగాలులకు భారీ టెంట్ ఎగిరి గోడపై టెంట్ పడడంతో కూలినట్లు తెలుస్తున్నది. ఇటీవలనే రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద భారీ గోడను నిర్మించారు. శిథిలాలల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలంలో ఎస్డీఆర్ఎఫ్, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను కేజీహెచ్‌కు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.అక్షయ తృతీయ సందర్భంగా సింహాచలం వరాహా లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజా మున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరు చేసి.. నిజరూపం లోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు జరిపారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనం తరం ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున అధికారులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆ తర్వాత భక్తులకు స్వామివారి దర్శనాలు కల్పించారు.


## ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే నిజరూపదర్శనం..



నెల్లూరు: సింహాచలం దేవస్థానంలో చందనోత్సవం బుధవారం ఏకువజామున 2 గంటలకు ప్రారంభమైందని, ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే స్వామి నిజరూప దర్శనం జరుగుతుందని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సింహాచలం గోడ కూలిన ఘటనపై స్పందించిన మంత్రి నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ నిబంధనలు, ఆగమ శాస్త్రం ప్రకారం ముందుగా పూసపాటి ఆశోక్ గజపతి రాజు కుటుంబం దర్శనం చేసుకుందన్నారు. తరువాత రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దర్శనం చేసుకున్నారని తెలిపారు. కొండపై భాగం నుంచి ఒక్కసారిగా వరద వచ్చి గోడవద్దకి చేరడంతో కూలిందని మంత్రి చెప్పారు.సింహాచలంలో ప్రసాద స్కీం పనులు ఆలశ్యంగా మొదలయ్యాయని, నెలన్నర రోజుల కిందటనే చందనోత్సవంపై రివ్యూ చేశామని మంత్రి ఆనం తెలిపారు. ప్రకృతి వైపరీత్యం వల్ల దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని, విపత్తు వల్ల ఒక క్యూ లైన్ నిలిపివేయడం జరిగిందని చెప్పారు. మిగిలిన అన్ని క్యూ లైన్లలో భక్తులు దర్శనం చేసుకుంటున్నారని, ఇప్పటికే 34 వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు చెప్పారన్నారు.

## రేపు అమరావతికి ప్రధాని మోడీ

### లక్ష కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



విజయవాడ, ఏప్రిల్ 30 (న్యూస్ పల్స్) భారత ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఏపీ పర్యటనకు రానున్నారు. ఎల్లుండి అమరావతికి రానున్న ప్రధాని మోదీ పలు అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపన చేయనున్నారు. అందుకు సంబంధిన వివరాలు ఇలా ఉన్నాయి. అమరావతి పునఃప్రారంభ పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. దాదాపు రూ.49,040 కోట్ల అమరావతి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేయనున్నాని అధికారులు తెలిపారు.ఏపీలో శాశ్వత సచివాలయం, రాష్ట్ర అసెంబ్లీ, హైకోర్టు భవనాలకు శంకుస్థాపన చేస్తారు. వాటితో పాటు రాష్ట్ర ఎమ్మెల్యేలు, మంత్రుల గృహ సముదాయాలకు సైతం ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఆలిండియా సర్వీసెస్ అధికారుల నివాస సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. దాదాపు రూ.57,962 కోట్ల కేంద్ర ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభాలు చేయనున్నారు. నాగాయలంకలో మిసైల్ టెస్ట్ రేంజ్‌కు శంకుస్థాపన చేయడంతో పాటు విశాఖలో యూనిటీ మాల్‌కు శంకుస్థాపన, రూ.3,680 కోట్ల నేషనల్ హైవే పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. వీటితో పాటు గుంటూరు?గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా ఖాజీపేట? విజయవాడ మార్గంలో మూడో లైన్ ప్రారంభించనున్నారు. ప్రధాన మోడీ అమరావతికి వచ్చేస్తున్నారు. మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చెయ్యబోతున్నారు. ఈ సందర్భంగా విజయవాడ మీదుగా వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి తెచ్చారు ఏపీ పోలీసులు. ఎవరు ఏ రూట్‌లో వెళ్ళాలి అనే అంశంపై ఏపీ డీజీపీ కార్యాలయం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ప్రధాని మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్

- ప్రధాని 2వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు.
- అక్కడి నుంచి హెలికాప్టర్ లో అమరావతిలోని హెలిప్యాడ్‌కు ఆయన చేరతారు. మొదట అనుకున్నా పహల్గాం ఉగ్రదాడి కారణంగా రోడ్డు షో రద్దు చేశారు.
- 3.45 గంటల నుంచి 4 వరకు అమరావతి పెవిలియన్ ప్రధాని మోదీ సందర్శిస్తారు.
- సాయంత్రం 5 గంటల వరకు సభ జరుగుతుంది. అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చేసి అనంతరం సభలో పాల్గొంటారు.
- 5.10 గంటలకు హెలికాప్టర్లో బయల్దేరి గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.
- 5.20కి గన్నవరం నుంచి బయల్దేరి ప్రధాని మోదీ ఢిల్లీ వెళతారు.

మే 2 న విజయవాడపై నుంచి వెళ్లే వాహనాల దారి మళ్ళింపు ఇలా..!

ప్రధాని పర్యటన నేపథ్యంలో మే 2, 2025న ఉదయం 5:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకు విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులోకి వస్తాయి.


ట్రాఫిక్ మళ్లింపులు1. చెన్నై వైపు నుంచి విశాఖకు విజయవాడ మీదుగా, ఇబ్రహీంపట్నం, నందిగామ వైపు వెళ్లే భారీ గూడ్స్ వాహనాలని దారిమళ్లిస్తారు. వీటని త్రోవగుంట నుంచి చీరాల–బాపట్ల, రేపల్లె – అవనిగడ్డ, పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా ఇబ్రహీంపట్నం వైపునకు మళ్లిస్తారు. విశాఖపట్నం నుంచి చెన్నైవైపు వాహనాలు కూడా అలానే వస్తాయి. 2. చిలకలూరిపేట వైపు నుంచి విశాఖవెళ్ళే వాహనాలను చిలకలూరిపేట నుంచి ఔఊ–16 మీదుగా పెదనందిపాడు, కాకుమాను, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు నుంచి పెనుమూడి బ్రిడ్జ మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ ? హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నారు.

3. చెన్నై నుంచి విశాఖ వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుంచి ఉన్నవ గ్రామం, ఏ.బి.పాలెం, వల్లూరు, పాండ్రపాడు, పొన్నూరు, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, పెనుమూడి వంతెన మీదుగా అవనిగడ్డ,పామర్రు, గుడివాడ–హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నారు.

4. గుంటూరు నుంచి విశాఖ వైపు వెళ్ళే వాహనాలను బుడంపాడు క్రాస్ మీదుగా తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుముడి బ్రిడ్జ మీదుగా అవనిగడ్డ, పామర్రు, గుడివాడ – హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖ వైపు మళ్లిస్తున్నట్లు తెలిపారు

5. గన్నవరం వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు ఆగిరిపల్లి – శోభనాపురం గణపవరం మీదుగా వెళ్లాలి.

## జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలి



మోడల్ సోలార్ విలేజ్ గా గుర్తించిన 7 గ్రామాల్లో సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టలేషన్ లో పురోగతి తీసుకొని రావాలి

స్వయం సహాయక సంఘాల మహిళలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించి సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టాల్ చేసే విధంగా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కందనవోలు కర్నూలు, జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు...బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకం అమలు పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 87 వేల 477 మంది రిజిస్టర్ అయ్యారని, ఎస్సీ, ఎస్టీ కింద 81 వేల 390 మంది ఇతరులు 6 వేల 87 మంది రిజిస్టర్ అయ్యారన్నారు.. ఏపీఈఆర్సి నుండి ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన అప్రూవల్ వచ్చిన వెంటనే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు... ఇతరులకు సంబంధించి కేవలం 442 మాత్రమే చేశారని వాటిలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు... మోడల్ సోలార్ గ్రామాల కింద నియోజకవర్గానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు... అందులో భాగంగా 6 గ్రామ పంచాయతీలను, సిఎం హామీ కింద పుచ్చకాయలమాడ గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగిందన్నారు.. సంబంధిత మోడల్ సోలార్ గ్రామాలలో రిజిస్ట్రేషన్ లు మాత్రమే చేస్తున్నారని, వాటిని తదుపరి దశకి తీసుకొని వెళ్లడంలో మాత్రం పురోగతి లేదన్నారు.....మోడల్ సోలార్ గ్రామాలలో 100 ఇళ్లకు అయినా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు.. సచివాలయ సిబ్బంది, ఏఈ లు ఇంటి ఇంటికి వెళ్లి ఈ విషయం పై అవగాహన కల్పించి సోలార్ రూఫ్ టాప్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి ఈ అంశం పై వారికి అవగాహన కల్పించాలన్నారు.. వారికి రుణాలు ఇప్పించి ఇన్స్టాల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..లక్ష 40 వేల రూపాయల విలువ చేసే 2 కిలో వాట్స్ సోలార్ ప్యానెల్ కొని ఇన్స్టాల్ చేసుకుంటే, 60 వేలు సబ్సిడీ వస్తుందన్నారు.. . 20 ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగించుకోవచ్చు అనే వివరాలకు వారికి తెలియచేసి వారు సోలార్ ప్యానెల్ ఇన్స్టాల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి ని ఆదేశించారు..ఈ అంశంపై కరపత్రాలు ముద్రించి, గ్రామాల్లో ఉండే ఇళ్లలో పంపిణీ చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు.. అదే విధంగా ఒక డ్రైవ్ మోడ్ లో ప్రభుత్వ ఉద్యోగస్తుల ఇళ్లలో కూడా సోలార్ ప్యానెల్ లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... పిఎం కుసుమ్ కి సంబంధించి మే 8వ తేదీన టెండర్ పనులు పూర్తి అవ్వగానే వాటిని ఏ విధంగా ఇన్స్టాల్ చేయాలనే యాక్షన్ ప్లాన్ రూపొనీదించుకోవాలన్నారు ... కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ ఓబులేసు, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, మెప్మా పీడీ నాగశివ లీల, తదితరులు పాల్గొన్నారు

# పన్ను రాయితీలకు విశేష స్పందన

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

కందనవోలు కర్నూలురాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తు పన్ను చెల్లింపులపై 5% రాయితీ వినియోగానికి పన్నుదారుల నుండి విశేష స్పందన లభించిందని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల ఆరంభంలో ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ మాఫీ, ముందస్తు చెల్లింపులపై 5% పన్ను రాయితీ అవకాశం ఏప్రిల్ 30 వరకు కల్పించిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో రూ.23.66 కోట్లు ఆస్తి పన్నులు వసూలు అయ్యాయని, అందులో రూ.21.86 కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నులు కాగా మిగిలిన రూ.1.86 కోట్లు మొండి బకాయిలని పేర్కొన్నారు. ఆస్తి పన్నుపై 5% రాయితీని 29% పన్నుదారులు వినియోగించుకున్నారని కమిషనర్ తెలిపారు.

# సింహాచలం ఘటన పై ఎం.పి బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి

కందనవోలు కర్నూలుసింహాచలంలోని సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడం పై ఎం.పి బస్తిపాటి నాగరాజుగ్భ్రాంతి వ్యక్తం చేశారు... ఆలయంలో భక్తులు మృతి



చెందడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు.. భారీ వర్షాల కారణంగా గోడ కూలడంతో జరిగిన ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాన న్నారు... ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు.. ఇక ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలు చెప్పటిందన్న ఎం.పి నాగరాజు.. సీ.ఎం చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షలు చొప్పున్న పరిహారం ప్రకటించారని తెలిపారు

## మున్నెప్పనాయక్ తాండలో పర్యటించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





కందనవోలు కర్నూలునంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం కొండమనాయునిపల్లె మజార మున్నెప్పనాయక్ తాండాలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం పర్యటించారు. మారుమూల గ్రామమైన మున్నెప్పనాయక్ తాండాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి గ్రామస్థులతో, సుగాలి మహిళలతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. అదే గ్రామంలో రాయలసీమ ఉద్యమ యువనాయకులు సీమ కృష్ణ సోదరుడు వెంకటేష్ నాయక్, భాగ్యలక్ష్మిబాయిల వివాహలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వాదించారు. చాంపావత్ వారి వివాహ వేడుకల్లో పాల్గొని గ్రామస్థులతో ఎంపీ బైరెడ్డి శబరి ఆప్యాయతగా పలకరించి వారి విన్నపాలు విన్నారు.

## అవుకు రిజర్వాయర్ ను పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

కందనవోలు కర్నూలునంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని అవుకు రిజర్వాయర్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం పరిశీలించారు.అవుకు రిజర్వాయర్ ఇరిగేషన్ జె ఈ జయప్రకాశ్ రెడ్డిని అవుకు రిజర్వాయర్ ప్రస్తుత పరిస్థితిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడిగి తెలుసుకున్నారు. పాత మూడు



తూములలో రెండు బ్లాక్ చేయగా ఒక తూము నుంచి నీరు లీకేజి అవుతుందని, రిజర్వాయర్ నిర్మాణం కేపాజిటి పెరగడంతో కొంత ఎత్తులో రెండు కొత్త తూములు ఏర్పాటు చేయడం జరిగిందని, రిజర్వాయర్ లోపల మట్టి కట్ట రాతి రివిట్ మెంట్ కొంత కుంగిందని వాటి మరమ్మతులకు ప్రభుత్వానికి నివేదిక పంపామని, అనుమతి రాగానే మరమ్మత్తు పనులు చెప్పడతామని ఇరిగేషన్ అధికారులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వివరించారు. అవుకు రిజర్వాయర్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతానని ఎంపీ శబరి చెప్పారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

కందనవోలు శ్రీశైలంలోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ,



హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంప్ లు ఉండే విధంగా చర్యలు చేపట్టండి

**డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ**




కందనవోలు కర్నూలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిలోనూ ర్యాంప్ లు ఉండే విధంగా చర్యలు చేపడతామని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు..బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో డిఆర్ఓ నిర్వహించారు..ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శారీరక వికలాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు అప్రూవ్ చేసేవి చాలా పెండింగ్ లో ఉన్నాయని మెంబర్లు తన దృష్టికి తీసుకుని వచ్చారని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు.. జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని 6 నెలలకు ఒకసారి నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు.. మెంబర్లు తన దృష్టికి తీసుకొని వచ్చిన ప్రతి సమస్యని పరిశీలించి వాటిని కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు..కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా, ఎల్డిఎం రామచంద్రరావు, జిల్లా స్థాయి వైకల్య కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు...

# వైభవంగా బసవ జయంతి వేడుకలు..



మంత్రాలయం కందనవోలు న్యూస్:::నియోజకవర్గం కేంద్రమైన మంత్రాలయంలో జంగమ మహేశ్వర్లు,వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పాత ఊరిలో కొలువైన రామలింగేశ్వర స్వామి ఆలయంలో బసవ జయంతి వేడుకలను పురస్కరించుకొని జంగమ మహేశ్వర్లు,వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు విశేష పూజలు నిర్వహించారు.బుధవారం ఉదయం పంచామృతాభిషేకం,మహా రుద్రాభిషేకం నిర్వహించి మహా మంగళహారతులు ఇచ్చారు.జంగమ మహేశ్వరులు, వీరశైవ లింగాయతుల ఆరాధ్య దైవమైన విశ్వ గురువు బసవేశ్వర స్వామి చిత్రపటాన్ని ప్రత్యేకంగా తయారుచేసిన వాహనంలో ఉంచి మంగళ హారతులు ఇచ్చారు.అనంతరం మహిళలు, చిన్నారులు కళసములతో రాగా,మంగళ వాయిద్యాలు,డప్పు వాయిద్యాలు నడుమ యువకులు నంది కోలాటాలతో పురవీధుల గుండా వైభవంగా ఊరేగించారు .అయోధ్య రామయ్య కూడలి,రాఘవేంద్ర కూడలి మీదుగా పురవీధుల గుండా వైభవంగా ఊరేగిస్తూ రామలింగేశ్వర స్వామి ఆలయం చేరుకున్నారు .అనంతరం రామలింగేశ్వర స్వామికి మహా మంగళ హారతులు సమర్పించారు.అనంతరం భక్తులకి నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మూలింటి చంద్రశేఖర్ గౌడ్, ఆడిటర్ శంకర స్వామి,ఉపసర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఈనాడు విలేఖర శ్రీధర్ స్వామి,పాండు ,గాజుల పరమేష్ గౌడ్, మెడికల్ కోటేశ్వర స్వామి,ఎల్ మల్లికార్జున గౌడ్ వీరేష్ ఓం నమశివాయ,బండి మల్లీ, ఎల్లాలింగస్వామి,టెంకాయల బసవరాజు గౌడు,బిచ్చలి రమేష్ గౌడు,జంగమ మహేశ్వరులు వీర శైవ లింగాయితులు అధిక సంఖ్యలో పాల్గొని బసవ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో ఎస్సై శివాంజల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.




# మే 2న శంకరజయంతి

కందనవోలు శ్రీశైలంమే 2వ తేదీ వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా ఆదిశంకరుల వారి జయంతి ఉత్సవం నిర్వహించబడుతుంది. ఈ జయంతి ఉత్సవంలో భాగంగా ఫాలధార -పంచధారల వద్ద గల శంకరమందిరంలో ఉదయం గం.9.00లకు ప్రత్యేక పూజలు జరిపించబడతాయి.. ఈ విశేష పూజలలో చంద్రమౌళీశ్వరస్వామికి, శారదాదేవికి, శంకరుల వారికి జలాభిషేకం, బిల్వపత్రపూజ, నీరాజన మంత్రపుష్పములు, అర్చనలు జరుగనున్నాయి.కాగా ఆదిశంకరుల వారికి, శ్రీశైల



క్షేత్రానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. శంకరులవారు శ్రీశైలంలోని ఫాలధార -పంచధార వద్ద కొంతకాలం తపస్సు చేసి ఇక్కడే తమ శివానందలహరి గ్రంథాన్ని రచించారు. ఈ శివానందలహరిలో శ్రీశైలక్షేత్రాన్ని, శ్రీభ్రమరాంబా మల్లికార్జునులను స్తుతించారు. అదేవిధంగా శంకరుల వారు యోగతారావళి అనే గ్రంథంలో శ్రీశైలంలోనే సమాధిని పొందాలని అభిలషించారని చెప్పబడుతోంది.


## సంచార చికిత్స కార్యక్రమాన్ని నోడల్ అధికారి డాక్టర్.రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు, అనంతరం మాట్లాడుతూ





కందనవోలు కర్నూలుగార్గేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సూదిరెడ్డి పల్లె గ్రామములో పాఠశాలలో జరుగుచున్న అసంక్రమిత వ్యాధుల సర్వే పారదర్శకంగా నిర్వహించి రక్తపోటు,షుగర్,క్యాన్సర్ తదితర వ్యాధి లక్షణాలు గుర్తించడంపై దృష్టి పెట్టాలన్నారు , ఎనీడలు పెరుగుతాన్న దృష్ట్యా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు,గర్భిణీలు, ధీర్ఘ రోగాలతో బాధపడే వారు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.,ఎక్కువగా ద్రవపదార్థాలు,ఉప్పు కలిపిన మజ్జిగ,తాగు నీరు,ఓఆర్ఎస్ తీసుకోవాలన్నారు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అనుదుబాటులో ఉంచుకోవాలని వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని , ఈ కార్యక్రమములో వైద్యులు డాక్టర్.అబ్దుల్ అనీద్, పిహెచ్ఎన్ హనుమంతమ్మ,నాగమణి పర్యవేక్షకురాలు,రెహేన, మాదమ్మ సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## రామ్ హెల్త్ క్లినిక్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్ట్రేషన్,రెన్యువల్ కు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించినారు,



కందనవోలు కర్నూలువైద్యమరియు ఆరోగ్యశాఖాధికారి ఆదేశాలమేరకు జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్.రఘు కర్నూల్ నగరం లోని అనంతరం స్కానింగ్ సెంటర్లలో మిషన్లు రిజిస్టర్ లో నమోదు, వాటి వరుస సంఖ్య, తయారీ కంపెనీ ల పేర్లను సరిపోల్చి చూశారు, స్కానింగ్ చేయించుకున్న గర్భిణీ ల నమోదు రిజిస్టర్ ను, లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపే బోర్డులను అక్కడ ప్రదర్శించినది,లేనిధి పరిశీలించినారు. స్కానింగ్ కేంద్రాలకు వచ్చే గర్భిణీ ల నుంచి పూర్తి సమాచార0 తీసుకోని ఫామ్ ఈ లో సంతకం వివరాలు నమోదు చేయాలని తెలిపారు.ఫారం ఎఫ్ తప్పకుండ ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టనికి సంబంధించిన పోస్టర్లను రెసిప్షన్ లో,స్కాన్ మెషీన్ ఉన్న రూములో ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో గైనకాలజిస్ట్ డాక్టర్,ఏక్తా రెడ్డి మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

కందనవోలు

గురువారం 01- 05-2025

## ఎసిబి,నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన దివిటి సోమన్న మొదటగా ఎసిబి సిబ్బందిచే గౌరవవందనం స్వీకరించారు.



కందనవోలు కర్నూలుకర్నూలు జిల్లా, కర్నూల్ రేంజ్, ఉమ్మడి కర్నూల్ మరియు నంద్యాల జిల్లాల గురించి?దివిటి సోమన్న వారి స్వగ్రామం వేపకుంట గ్రామం, కనగానపల్లి మండలం, అనంతపురం జిల్లా.శ్రీ దివిటి సోమన్న గారు 1991 లో ఎస్ఐ హోదాలో పోలీసు డిపార్ట్మెంట్ లో విధుల్లో చేరినారు.ఎస్ఐ గా క్రిష్ణగిరి, సంజామల, నందవరం, వెల్దుర్తి, పిటిసి అనంతపురం నందు...ప్రమోషన్ పొందిన తరువాత సిఐ గా సిఐడిలో, ప్యాపిలి, ఆదోని తాలూకా, లక్కిరెడ్డిపల్లిలో పని చేసినారు.2020 లో డిఎస్పిగా పదోన్నతి పొంది సిఐడి శాఖలో మరియు ఆదోని సబ్ డివిజన్ లో పనిచేసినారు. నేడు కర్నూల్ రేంజ్, ఎసిబి డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించారు.

## బసవ కూడలి ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేసిన వీరశైవులు

కందనవోలు కర్నూలుబసవ జయంతి ని కర్నూలు లో ఘనంగా జరుపుకున్నారు. నగరంలోని బంగారు పేట వద్దనున్న కూడలిని బసవ కూడలి గా అధికారికంగా రాష్ట్ర మంత్రి టీజీ. భరత్ ఏర్పాటు చేశారని వీరశైవ ఐక్య వేదిక నాయకులు తెలిపారు. ఈసందర్భంగా బసవ కూడలిలో ప్రత్యేక పూజలు చేసి మహాత్మా బసవేశ్వరుల గొప్ప తనాన్ని వారు చేసిన సేవలను కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బసవ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందున వారు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖరప్ప. శివరాజు, మల్లికార్జునప్ప,విశ్వేశ్వరుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పతాంజలి సాయినాథ్ యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



కందనవోలు కర్నూలుఅక్షయ తృతీయ సందర్భంగా శ్రీ పతాంజలి సాయినాథ్ యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని రైల్వే స్టేషన్ వద్ద వృద్ధులకు, అనాధలకు వేసవి సందర్భంగా వీసన కర్రలు, గొడుగులు, చెప్పులు, మిఠాయిలు,మజ్జిగ ప్యాకిట్లు అందజేశారు. ఈసందర్భంగా యోగా గురువు దత్తయ్య మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అన్నారు. పేద వారికి తమ ట్రస్టు తరుపున సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. అక్షయ తృతీయ సందర్భంగా పేదలకు సేవ కార్యక్రమాలు చేయడం ఎంతో మేలని పతాంజలి యోగా కేంద్రం మహిళా విభాగం అధ్యక్షురాలు సుచరిత తెలిపారు. దత్తయ్య,సుచరిత, లక్ష్మీ, నమ్రత,శోభారాణి, యాదమ్మ,విశాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర క్యాబినెట్ నిర్ణయం పై ఎం.పి బస్తిపాటి నాగరాజు హర్షం

కందనవోలు కర్నూలుజనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టేందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు... సర్వేలకు బదులుగా పారదర్శకంగా కులగణ ను చేపట్టి, జనాభా లెక్కల్లో కులగణను చేరుస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు... దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీ.సీలకు కులగణన తో నే అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు.. కులగణ ను జరిగినప్పుడే బీ.సీ కులాల వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందుతారని ఎం.పి తెలిపారు..



## యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కంది వరుణ్ కుమార్ యాదవ్

కందనవోలు కర్నూలుఉమ్మడి కర్నూలు జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు యాదవ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కంది వరుణ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం యాదవ చైతన్య వేదిక జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి జ్యోతిష్య యాదవ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కంది వరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2024- 25 విద్యా సంవత్సరంలో పది, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యనభ్యసించి పదవ తరగతి ఫలితాల్లో 450 మార్కుల పైన సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యనభ్యసించి 800కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



అర్హులైన విద్యార్థులు తమ ఆధార్, మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను మే 20వ తేదీ లోగా యాదవ చైతన్య వేదిక కార్యాలయం, షాప్ నెంబర్ 224, సెకండ్ ఫ్లోర్ జగదీష్ మాల్, బిర్లా కాంపౌండ్, కర్నూలు కార్యాలయంలో అందజేయాలని కోరారు. ప్రతిభా పురస్కారాలను మే 25వ తేదీన ముత్తుకూరు గౌడప్ప, గోసాయి వెంకన్న ప్రాంగణం (జిల్లా పరిషత్ సమావేశ కార్యాలయం, శ్రీ.జూ ప్రజీశ్రీశ్రీ రాజ్ విహార్,కర్నూలు) లో అందజేయనున్నారని నిర్వాహకులు తెలిపారు. ప్రతిభా పురస్కారాలను అందజేసేందుకు యాదవ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ తో పాటు, వివిధ కార్పొరేషన్లకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన చైర్మన్లు రానున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు జ్యోతిష్య యాదవ్ 9652187025, మహేష్ యాదవ్ 9494194102,మధుయాదవ్ నందికొట్కూరు 9963323039, రమేష్ యాదవ్ 8106150744, శ్రీను యాదవ్ (జౌ.నా.జ.ఎ) 89199351311, ఈశ్వర్ యాదవ్ 9493388706, శివకృష్ణ యాదవ్ 9000918712, వేణు యాదవ్ 852309780 లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని ప్రతి యాదవ సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జోహారపురం వెంకట రాముడు యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గిరి యాదవ్, వెంకట రాముడు యాదవ్, ఈశ్వర్ యాదవ్, రమణ యాదవ్, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలు విస్తరింపచేసి, రెడ్ క్రాస్ బ్రాండ్ ఇమేజ్ పెంచాలి

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

కందనవోలు కర్నూలు, రెడ్ క్రాస్ సేవలను ఇంకా విస్తరింపచేసి, రెడ్ క్రాస్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సభ్యులకు సూచించారు.. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెడ్ క్రాస్ సొసైటీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచే చర్యలు తీసుకోవాలని, అందుకు తగ్గట్లు సేవలను విస్తరించాలని




సభ్యులకు సూచించారు.పాఠశాలల్లో పిల్లల కు ఫస్ట్ ఎయిడ్, సి పి ఆర్ నేర్పించే చర్యలు తీసుకోవాలని, మెడికల్ క్యాంప్ లు నిర్వహించాలని సూచించారు..రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, పిడుగులు పడినపుడు బాధితులను ఆదుకునే చర్యలు చేపట్టాలన్నారు..అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని, అనాధ పిల్లలను ఆదుకునే చర్యలు, వారిని చదివించే ఏర్పాట్లు చేయాలని, పేద పిల్లలకి అవసరమైన స్కూల్ యూనిఫారంలు, షూస్, నోట్ పుస్తకాలు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సభ్యులకు సూచించారు..రాష్ట్రంలోనే మొట్టమొదటి స్కిన్ బ్యాంకు పూర్తి స్థాయిలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సభ్యులను ఆదేశించారు..తల సేమియా రోగులకు రక్తం, మందుల సరఫరా , బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ కు అవసరమైన చర్యలు , జన ఔషధీ దుకాణం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని సభ్యులకు సూచించారు. ఈ అంశాలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ సూచించారు..నంద్యాల జిల్లా ఏర్పాటు వలన కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ సభ్యుల సంఖ్య తగ్గిపోయినందున కర్నూలు కలెక్టరేట్, మూడు రెవెన్యూ డివిజన్ లలో సభ్యుల సంఖ్య ను పెంచుకునే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే జీ గోవిందరెడ్డి, వెంకటకృష్ణ సెక్రటరీ లు రెడ్ క్రాస్ సంస్థ తరపున బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించి అవసరార్థులకు అందించే అందించే చర్యలు, కంటి శుక్లాలు , ఆర్గాన్ డొనేషన్లు చేసే చర్యలు తీసుకుంటున్నామని, వారి పిల్లలకు చదువు విషయంలో అండగా ఉంటున్నామని, శబరిమల అయ్యప్ప భక్తులకు మరియు శ్రీశైలం నడకదారి లో వెళ్లే భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో పల్స్ పోలియో, లెప్రసీ, ఎయిడ్స్ అవేర్నెస్ ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నామని, స్కూల్ పిల్లలకు ఆరోగ్య విషయాలపై పోటీ పరీక్షలు నిర్వహించి వారిని అభినందించే చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కు వివరించారు.సమావేశం లో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేజీ గోవిందరెడ్డి, సెక్రటరీ వెంకటకృష్ణ (రిటైర్డ్ రెవెన్యూ డివిజనల్ అధికారి) మెడికల్ ఆఫీసర్ రామచంద్ర రావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు..

కందనవోలు న్యూస్..ఆలూరు మండల కేంద్రంలో 892 శ్రీ బసవ జయంతి సందర్భంగా శ్రీ కోటవీధిలో భీమిలింగేశ్వర ఆలయం నుండి అరికర రోడ్డు లో ఉన్నటువంటి మర్రి స్వామి మఠం వరకు ఎద్దులు బండ్లు పై శ్రీ బసవేశ్వర చిత్రపటం ఊరేగింపు కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఉ



దయం భీమిలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు మల్లికార్జున స్వామి ఎర్ర స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి రుద్రాభిషేకం కుంకుమార్చన బిల్వ అభిషేకం నిర్వహించారు అలాగే ఊరేగింపు అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిలేహాళ్ మల్లికార్జున స్వామి మరియు గౌసిద్దయ్య స్వామి మరియు శివ రుద్రయ్య స్వామి యుగేందర్ స్వామి విశ్వేశ్వరయ్య స్వామి మరి ఆలయ కమిటీ మెంబర్స్ పాల్గొనడం జరిగినది..

## టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ.



కందనవోలు నందికొట్కూరు := నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణం లోని 80,81,82, బూత్ ఇన్చార్జులు నిమ్మకాయల మోహన్, కళాకర్, నాగ సురేష్, ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను ఇంటింటికి వెళ్లి వారికీ ఇవ్వటం జరిగింది, సభత్వం ఉన్నవారికి 5,00,000/- రూపాయల ప్రమాద భీమా ఉంటుందని తెలిపి వారికీ సభ్యత్వం కార్డులను ఇవ్వటం జరిగింది,

## సి బెళగల్ మండలంతిమ్మం దొడ్డి గ్రామములో వివాహ కార్యక్రమానికి హాజరైన కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి



కందనవోలు సి.బెళగల్ సిబెళగల్ మండలం తిమ్మం దొడ్డి టిడిపి నాయకులు సూరి ఆహ్వానం మేరకు దుబ్బ రంగయ్య మనవడు రాజు వెడ్స్ అంజలి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పోలకల్ తిమ్మప్ప, మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ అమర్నాథ్ తిమ్మం దొడ్డి సూరి తదితరులు పాల్గొన్నారు.

## మౌనేశ్వర తాత ను దర్శించుకొన్న వీరభద్ర గౌడ్..





కందనవోలు న్యూస్ ఆలూరు..హలహర్వి మండలం నిట్రివట్టి గ్రామంలో శ్రీ మౌనేశ్వర తాత జాతర సందర్భంగా స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం క్రికెట్ పోటీలో గెలిచిన వారికి ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో మొదటి బహుమతి 25000 రెండవ బహుమతి 15000 అందించారు..ఈ కార్యక్రమంలో హలహర్వి మండల కన్వీనర్ సుధాకర్ గ్రామ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి యువనాయకులు, తిప్పేష్ కార్యకర్తలు పాల్గొన్నారు... అనంతరం హోలగుంద మండలం నేరనికి తాండ గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు కృష్ణనాయక్ కూతురు వివాహానికి హాజరయ్యారు మరియు బొమ్మనగుండన హళ్లి లో వివాహమునకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు...ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజక వర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో ఆలూరు, హలహర్వి, టిడిపి సీనియర్ నాయకుల నేరనికి తాండ, నిట్రివట్టి, బొమ్మన గుండన హళ్లి గ్రామస్తులు కార్యకర్తలు,మరియు కూటమి నాయకులకు,సర్పంచులు వార్డు మెంబర్లు బూత్, మండల, కన్వీనర్లు మాజీ ఎంపిటిసి,మాజీ జెడ్పిటిసి, టిడిపి,నాయకులు,కార్యకర్తలు, తెలుగు యువత ఆరు మండలాల కూటమి నాయకులు, రైతు సంఘాల నాయకులు, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు...

కందనవోలు

గురువారం 01- 05-2025

# సంపాదకీయం

## అందుతున్న మేకిన్ ఇండియా ఫలాలు


మన పరిశ్రమలు కొత్త భారత్‌ను ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి. భారత పారిశ్రామిక రథానికి చోదక శక్తిగా పనిచేస్తున్నాయి. మేక్ ఇన్ ఇండియాకు అసలైన మోడల్ గా నిలుస్తున్నాయి. భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.స్వదేశీ కంపెనీలైన పతంజలి, టాటా, అమూల్ వంటివి ఇండియన్ గ్రోత్ స్టోరీని మారుస్తున్నాయి.స్వదేశీ ఉద్యమం స్వాతంత్ర పోరాటంలో కీలకమైన ఘట్టం. ఇప్పుడు మరోసారి అదే స్వదేశీ ఉద్యమం.. భారత్ స్వయ సంవృద్ధి పయనాన్ని నిర్దేశిస్తోంది. ఇది ఆర్థిక స్వావలంబనను మాత్రమే కాదు.. జాతీయ గౌరవాన్ని, సాంస్కృతిక గుర్తింపును ఇనుమడింపజేస్తోంది. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే భావన, తద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న ఆకాంక్ష ఈ మధ్య కాలంలో పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపే కార్యక్రమంలో అనేక స్థానిక పరిశ్రమలు నిరంతరం పనిచేస్తున్నాయి.భారత్ పరిశ్రమకు నిదర్శనంగా నిలిచే పతంజలి.. ఈ విషయంలో ఎంతో ముందడుగు వేసింది. బ్రాండ్ భారత్ ను ప్రమోట్ చేయడంలో ఎంతో ముందుంది. భారత్ ఆత్మ అయిన ఆయుర్వేదాన్ని ప్రపంచ దేశాలకు పెద్ద ఎత్తున తీసుకెళ్తోంది. స్వదేశీ పారిశ్రామికోద్యమంలో ప్రధానమైన 'మేడ్ ఇన్ ఇండియా ను పతంజలి తమ కోర్ బిజినెస్ ప్రిన్సిపల్‌గా పాటిస్తోంది. ప్రపంచానికి ఆయుర్వేదాన్ని అందించిన భారత్ నుంచి ఆ బ్రాండ్ తెలిసేలా పతంజలి.. ఆయుర్వేద, సహజ ఉత్పత్తులైన సబ్బులు, నూనెలు, ఔషధాలు, ఇతర ఆహార పదార్థాలను ఇంటింటికీ చేరుస్తోంది. గడచిన 15 ఏళ్లలో పతంజలిని ప్రతి ఇంటిలో ఉపయోగించే పేరుగా మలిచి అసలైన అర్థం చెప్పింది.అంతేకాదు.. వందేళ్లకు పైగా భారత్ ఇండస్ట్రీకి చిరునామాగా నిలిచిన టాటా గ్రూప్, రిలయన్స్ జియో, అమూల్ డైయిరీ వంటివి కూడా భారత్‌లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పేరున్న ప్రొడక్టులు. బ్రాండ్ స్వదేశీ అన్నదాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు. ఎక్కువగా స్వదేశీ ఉత్పత్తులు వాడమని ఆయన తరుచుగా చెబుతూనే ఉన్నారు. 2020 లోని ఓ ప్రసంగంలో స్వదేశీని ప్రచారం చేయడం అనేది మన మంత్రం కావాలి. మన ఉత్పత్తులను ఉపయోగించాలి. అదే ఆత్మనిర్భర భారత్‌కు అసలైన పునాది " అని ఆయన స్పష్టంగా చెప్పారు. రసాయన రహిత వ్యవసాయాన్ని చేపట్టాలని ఆయన తరచుగా చెబుతున్నారు. ఇది స్వావలంబనలో ఓ భాగమన్నారు. ఈ నినాదం కేవలం ఆర్థిక బలోపేతానికి ఇచ్చింది మాత్రమే కాదు. సమాజిక, పర్యావరణ అంశాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రధాని ఆ పిలుపునిచ్చారు.ఇటీవల అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే స్వదేశీ ఆవశ్యకత మనకు అర్థం అవుతుంది. ఇది దిగుమతులపై పడుతున్న భారాన్ని తగ్గించడమే కాదు. మన స్థానిక రైతులు, కుటీర పరిశ్రమలు, కళాకారులకు చాలా ప్రోత్సాహాన్నిస్తుంది. స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని ఇప్పటికే మొదలైన ఆలోచన మరింత బలోపేతం కావాలిసిన అవసరం ఉంది . స్వదేశీ ఉద్యమం కొనుగోలుకు సంబంధించిన నిర్ణయం మాత్రమే కాదు.. జాతి నిర్మాణానికి సంబంధించిన ఓ ముందడుగు. మేక్ ఇన్ ఇండియాతో, డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి అనేక రంగాలలో కూడా కనిపించింది. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో స్వావలంబన పెరిగింది. మొబైల్ తయారీలో భారతదేశం అగ్ర దేశంగా మారింది. ఆపిల్, శాంసంగ్ సహా అనేక ఇతర ప్రపంచ కంపెనీలు భారతదేశంలో మొబైల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. 2014లో, భారతదేశంలో కేవలం 2 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేసేవి. ఇది 2020 నాటికి 200 కంటే ఎక్కువ యూనిట్లకు పెరిగింది.మేక్ ఇన్ ఇండియా రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించింది. భారతీయ కంపెనీలు ఇప్పుడు సైనిక పరికరాలు, ఆయుధాల ఉత్పత్తికి పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 74 శాతానికి పెంచింది. తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సహా అనేక స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ఈ చొరవలో ముఖ్యమైన భాగం.మేక్ ఇన్ ఇండియా ఇతర ప్రధాన విజయాలు 2023-24లో రూ. 1.55 లక్షల కోట్ల విలువైన ఖాదీ విక్రయాలు పీఎల్ఐ పథకం కింద రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది 8.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించింది. 4 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు పెరిగాయి. 2020లో టాయ్‌ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేసినప్పటి నుంచి ఎగుమతులు 239 శాతం పెరిగాయి.

# టార్గెట్ గొట్టిపాటి..



ఒంగోలు, ఏప్రిల్ 30, వైయస్సార్ కాంగ్రెస్ అధినేత ప్రకాశం జిల్లాపై దృష్టి పెట్టారు. ప్రధానంగా అద్దంకి నియోజకవర్గం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. అక్కడ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు. సమర్ధుడైన నాయకుడిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తేవాలని చూస్తున్నారు. 2029 ఎన్నికల్లో గొట్టిపాటి రవికుమార్ ను ఓడించే నేతను తేవాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్. ఈ క్రమంలో సీనియర్ నేత కరణం బలరామకృష్ణమూర్తి సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఎలాగైనా 2029లో అసెంబ్లీలో గొట్టిపాటి రవికుమార్ అడుగుపెట్టకూడదు అన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్.అద్దంకి అంటే ముందుగా గుర్తుకొచ్చేది కరణం బలరాం. ఆ నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర చాటుకుంటూ వచ్చారు. కానీ గొట్టిపాటి రవికుమార్ కు బ్రేక్ వేయలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన రవికుమార్ వరుసగా ఐదు సార్లు గెలుస్తూ వచ్చారు. అద్దంకిలో అయితే నాలుగు సార్లు వరుస విజయంతో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా అక్కడ రాజకీయాలను శాసిస్తున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యగా మారిపోయారు. అందుకే రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి.2004లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు గొట్టిపాటి రవికుమార్ తొలిసారిగా మార్టూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2009 పునర్విభజనతో మార్టూరు అద్దంకిగా మారింది. దీంతో గొట్టిపాటి రవికుమార్ అద్దంకికి మారాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కరణం బలరాం పై పోటీ చేసి గెలిచారు రవికుమార్. 2014 ఎన్నికల నాటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు రవి కుమార్. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తర్వాత తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా మూడోసారి అద్దంకి నుంచి పోటీ చేసి గెలిచారు. ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. మంత్రిగా ఎన్నికయ్యారు.2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హనీమిరెడ్డినిబరిలో దించారు జగన్మోహన్ రెడ్డి. ఈయన వైవి సుబ్బారెడ్డి కి సన్నిహితుడు. అయితే ఓటమి తర్వాత హనీమిరెడ్డి నియోజకవర్గంలో కనిపించడం లేదు. దీంతో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే నాయకుడు లేకుండా పోయారు. అందుకే ఇప్పుడు సమర్థవంతుడైన నేత కోసం జగన్మోహన్ రెడ్డి అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలోనే కరణం బలరామకృష్ణకు కబురు చేశారు. అద్దంకి నియోజకవర్గ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మొన్నటి ఎన్నికల్లో చీరాల నుంచి కరణం బలరాం కుమారుడు వెంకటేష్ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే కరణం బలరాం టిడిపిలోకి వెళ్ళిపోతారని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే జగన్మోహన్ రెడ్డి పిలిచి బలరాం తో మాట్లాడినట్లు తెలుస్తోంది. త్వరలో అద్దంకి బాధ్యతలు బలరామకృష్ణకు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది.

# ఈ తరానికి ఆదర్శనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య




## -నేడు ఆయన జయంతి

పుచ్చలపల్లి సుందరయ్య ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు.పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్యకుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఇతనికు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఇతనిని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు.1952 లో సుందరయ్య మద్రాసు నియోజక వర్గం నుండి పార్లమెంటు రాజ్యసభకు ఎన్నికయ్యాడు. పార్లమెంటులో కమ్యూనిస్టు వర్గానికి నాయకుడయ్యాడు. తరువాత రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, 1967 వరకు శాసన సభా సభ్యునిగా కొనసాగాడు. మళ్ళీ కొంత కాలం విరామం తరువాత 1978 లో శాసన సభకు ఎన్నికై, 1983 వరకు శాసన సభ సభ్యునిగా ఉన్నాడు. తను మరణించే సమయానికి సుందరయ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీ సాధారణ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు.

# ఏం ఎల్ హెచ్ పీ ల ఆందోళన

## మూతపడిన విలేజ్ హెల్త్ క్లినిక్ లు

చాగలమర్రి,ఇన్సెంటివ్ ఇవ్వడం లేదని, వేత నాలు పెంచాలని, పని ఒత్తిడి ఎక్కువైం దని ఎంఎల్ హెచ్పీలు ఏప్రిల్ 17 వ తేదీ నుంచి చాగలమర్రి లో ఆందోళన చేపట్టారు. అప్పటి నుంచి ఆరోగ్య మందిర్లకు తాళం పడింది. ఒక్కో కేంద్రంలో నిత్యం 25-30 ఓపీ ఉ ంటుంది. గ్రామాల్లో దీర్ఘ కాలిక రోగాలతో బాధపడుతున్నవారు, వ్యాధినిరోధక టీకాలు, చిన్నపాటి జ్వరం బారినపడిన వారు సేవలు పొందుతు న్నారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స చేసి అవసరమైతే సమీపంలోని సీహెచ్సీలకు రెఫర్ చేస్తుంటారు.శెట్టివీడు లో మూతపడిన ఆరోగ్య మందిర్ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎక్కడాఎంఎల్ఎచ్పీల ధర్నా నేపథ్యంలో ప్రత్యామ్నా యంగా సచివాలయ ఏఎన్ఎంలు వారి స్థానంలో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించింది. హెల్త్ క్లినిక్లలో ఎంఎలొహెచ్పీల స్థానంలో ఏఎన్ ఎంలు పనిచేయాలి అంటున్నారు తప్ప ఇంతవరకు ఒక్క ఉత్తర్వు ఇవ్వలేదు. దీంతో సచివాలయ ఏఎన్ ఎంలు విలేజ్ హెల్త్ క్లినిక్లతో సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. దీన్ని జిల్లా అధికారులు పట్టించు కోవడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసే వలు అందక పల్లె ప్రజలు అవస్థలు పడుతున్నారు.15 రోజులుగా సేవలు బంద్11 కేంద్రాలు .. 14 రకాల సేవలుపల్లె ప్రజలకు ప్రాథ మిక వైద్య సేవలు అందిం చడానికి గతంలో ఆరోగ్య ఉపకేంద్రాలు ఉండేవి. వాటి స్థానంలో కేంద్రం నాలుగేళ్ల కిందట ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్)లను తీసుకొచ్చింది. 3-4 వేల జనాభాకు ఒకటి చొప్పున ఉమ్మడి కర్నూలు జిల్లాలో 797 వరకు ఏర్పాటు చేశారు.ఒక్కో కేంద్రంలో బీఎస్సీ నర్సింగ్ చదివిన వారిని మల్టీలెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్ హెచ్పి)గా నియమించింది. వీరి సమక్షంలో ఒక్కో కేంద్రంలో 14 రకాల వైద్య సేవలు అందజేయాలి. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు వీరికి సహకారం అందిస్తుం టారు.పల్లెల్లో వైద్య సేవలు ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చే వరకు నిరసన కొనసాగిస్తామని చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేసే పదకొండు మంది కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ లు తెలియజేయడం జరిగింది.

## వైఎస్ షర్మిలా రెడ్డిని అడ్డుకున్న పోలీసులు



విజయవాడ,నన్నెందుకు హౌజ్ అరెస్ట్ చేశారో సమాధానం చెప్పాలి. ఒక పార్టీ అధ్యక్షురాలి మీద ఈ జులుం ఏంటని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. చంద్రబాబు గారు, హోం మంత్రి అనిత గారు సమాధానం చెప్పాలి. మరావతి మన రాజధాని. రాజధాని ఎలా ఉందో చూడటం తప్పా ? అమరావతి మీద రీసెర్చ్ చేయాలని అనుకోవడం తప్పా ? అమరావతి క్యాపిటల్ కమిటీ ఒక కాంగ్రెస్ పార్టీ నుంచి వేశాం. కమిటీ తరుపున అమరావతి విజిటి చేద్దాం అనుకున్నాం. ఒక కమిటీ వేస్తేనే మీకు ఇంత భయమా? అమరావతి రాజధాని లో ఏం దాచాలని అనుకుంటున్నారు? పార్టీ ఆఫీసుకి వెళ్ళి అక్కడ యాక్షన్ ప్లాన్ డిస్కస్ చేద్దాం అనుకున్నామని అన్నారు. పార్టీ ఆఫీసుకి వెళ్లడానికి ఆడుకోవడం ఎంత వరకు న్యాయం ఈ నెల 2 న మోడీ వస్తున్నాడు. మోడీ నీ డిమాండ్ చేయాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. వాటి మీద మాట్లాడే హక్కు మాకు లేదా ఇదేనా కూటమి వైఖరి నా నా ఇంటి ముందు ఇంత సెక్యూరిటీ ఎందుకు నేను లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం సృష్టించడం లేదు. రాజధాని కి అన్యాయం చేసింది ఎవరు మేము కమిటీ వేసుకుంటేనే మీకు భయం ఎందుకు మేము ప్రొటెస్ట్ చేయాలని అనుకుంటే చంపేస్తారా దేనికి వాడుతున్నారు పోలీస్ వ్యవస్థను ? పోలీసులతో మీరు గులాం గిరి చేయాలని అనుకుంటున్నారా. నా మీద ఇంటి వద్ద పోలీసులు చేయి వేశారు. ఇదేనా మహిళలను ట్రీట్ చేసే విధానం. ధర్నాలు,ప్రొటెస్ట్ చేసే హక్కు నాకు లేదా ? మీరు నియంతలు కాదు గుర్తు పెట్టుకోండి. ఇప్పటికే మహిళల మీద అత్యాచారాల్లో రాష్ట్రం 3 వ స్థానం లో ఉంది. ఇలాంటి అంశాల మీద మీరు ఫోకస్ చేయండని అన్నారు.

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విజయవాడ, సింహాచలం ఘటన వివరాలను పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిజరూప దర్శనానికి విచ్చేసిన భక్తులు అనుకొని ప్రకృతి వైపరీత్యానికి గురై మృతి చెందడం ఒక దురదృష్టకరమైన సంఘటన... ప్రకృతి వైపరీత్యం వలన జరిగిన విపత్తని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ మంత్రులు అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర హోం మంత్రి అనిత ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హుటాహుటిన ఘటన జరిగిన స్థలానికి పంపడం జరిగింది. ఉదయం రెండు గంటలకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. అదే సమయంలో భారీ ఈదురు గాలులతో భారీ వర్షం కురవడం జరిగింది. కొండలపై నుంచి భారీగా వర్షం నీరు చేరడంతో ప్రహరీ గోడ కింద ఉన్నటువంటి మట్టి అంతా కరిగి కొత్తగా కట్టినటువంటి ప్రహరీ గోడ కూలింది. అనేక ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం నుంచి ప్రసాదం స్కీం కింద ఆలయాల అభివృద్ధి నిర్మాణం జరుగుతుంది ఒకవైపు శ్రీశైలం, మరోవైపు కనకదుర్గమ్మ ఆలయం కొన్ని అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద పూర్తయ్యాయి. సింహాచలంలో కూడా కొంతమేర ఆలయ అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద ప్రారంభమయ్యాయి. అటు పర్యాటక రంగం, ఇటు దేవాదాయ శాఖ పరివేక్షణలో ఈ నిర్మాణ పనులు జరుగుతాయి. సింహాచలంలో జరిగే చందనోత్సవం ప్రభుత్వ పండుగగా గుర్తించాం. దేవాదాయ శాఖ మంత్రిగా నేను, రెవిన్యూ శాఖ మంత్రి, హోం మంత్రి, అనువంశిక ధర్మకర్తగా అశోక్ గజపతిరాజు దాదాపు రెండు నెలల నుంచి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యం తో దాదాపు 7 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఘటనపై పూర్తి విచారణ చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు.

## చంద్రబాబు హయాంలోనే ఆలయాల వద్ద అపశృతులు : లక్ష్మీపార్వతి ఆరోపణలు

అమరావతి : తిరుపతిలో జరిగిన తొక్కిసలాటను మరవకముందే సింహాచలంలో ) గోడ కూలి ఎనిమిది మంది మృత్యువాత పడడం బాధకరమని వైసీపీ ఏపీ అధికార ప్రతినిధ లక్ష్మీపార్వతి అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు సమయంలోనే గోదావరి పుష్కరాల తొక్కిసలాట, తిరుపతిలో తొక్కిసలాట, గోవుల మృతి, నేడు సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తుల మృతి చనిపోయారని విమర్శించారు.విశాఖ జిల్లా సింహాచలం అప్పన్నస్వామి ఆలయం వద్ద వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అడుగుపెట్టిన నాటి నుంచి ఇలాంటి అపశృతులే జరుగుతున్నాయని ,అర్హత లేని వాళ్లు అందలం ఎక్కితే ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటాయని ఆరోపించారు. తిరుపతి ఆలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు దుర్మణం చెందారని అన్నారు.సింహాచలంలో ఉత్సవాల వేళ మూడు రోజుల ముందుగా గోడను కట్టడమేమిటీ అని నిలదీశారు. 2014లో 40 ఆలయాలను కూలగొట్టించింది చంద్రబాబే నని విమర్శించారు. దేవుడి పేరుతో అక్రమాలు, అన్యాయాలు చేస్తున్నారని ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఇలాంటి ఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని మండిపడ్డారు. తిరుపతి లడ్డూని రాజకీయాలకు వాడుకుని మహాపాపం చేశారని విమర్శించారు. వైఎస్ జగన్ కుల మతాలకు అతీతంగా పాలన అందించారని పేర్కొన్నారు. సింహాచలంలో మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

# స్పోర్ట్స్ న్యూస్

## కోహ్లీ గురించి ఎంత పెద్ద మాటన్నావ్ సాల్ట్ – తిట్టిపోస్తున్న ఫ్యాన్స్!



ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఆడిన 10 మ్యాచుల్లో ఏడింటిలో గెలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అయితే ఆర్సీబీ ఇంత మంచి ప్రదర్శన చేయడానికి కారణం వాళ్ల ఓపెనర్లు. ఓవైపు విరాట్ కోహ్లీ యాంకర్ పాత్ర చేస్తుండగా, మరోవైపు ఫిల్ సాల్ట్ దూకుడుగా ఆడుతూ ఆకట్టుకుంటున్నాడు. అయితే తాజాగా అతడి విరాట్ కోహ్లీతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడి విమర్శలకు గురయ్యాడు. కోహ్లీ అభిమానులు అతడిని తెగ ట్రోల్ చేస్తున్నారు.'ఓ సారి నువ్వు ఐపీఎల్ లో ఫ్రెండ్స్ ఉండరు అని చెప్పావ్ కదా.. మరి నువ్వు ఇప్పుడు విరాట్ తో ఓపెనింగ్ చేస్తున్నావు కదా, మీరు ఫ్రెండ్సా కాదా?'... 'అవును మేం కొలిగ్స్' అని ఫిల్ సాల్ట్ సమాధానమిచ్చాడు. 'అంటే కోహ్లీ ఫ్రెండ్ కాదు, కేవలం కొలిగ్ అని చెబుతున్నావ్ అంతే కదా' అని హోస్ట్ తిరిగి అన్నాడు. ఆ వెంటనే 'నేను ఎవరెవరితో కలిసి క్రికెట్ ఆడానో వాళ్లంతా నా ఫ్రెండ్స్. ఈ ఇంటర్వ్యూలో మీకు ఎక్స్ ట్రా స్టఫ్ ఇవ్వాలనుకోవట్లేదు, అందుకే ఇలా చెప్పాను' అంటూ మళ్లీ తిరిగి సమాధానమిచ్చాడు. అయితే ఫిల్ సాల్ట్ చెప్పిన ఈ సమాధానం కొంతమంది క్రికెట్ అభిమానులకు, కోహ్లీ ఫ్యాన్స్ కు నచ్చలేదు. ఫ్రెండ్ కాదు కేవలం కొలిగ్ అని అంటావా అంటూ విమర్శిస్తున్నారు.సాల్ట్ ను మెగా వేలంలో ఆర్సీబీ రూ.11.5 కోట్లకు కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఈ సీజన్ లో అతడు మంచి ఫామ్ లో ఉన్నాడు. ఆడిన 9 ఇన్నింగ్స్ లో 168.30 స్ట్రైక్ రేటుతో 239 పరుగులు చేశాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలానే విరాట్ కోహ్లీ కూడా జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఆడిన 10 ఇన్నింగ్స్ లో 63.28 సగటు, 138.87 స్ట్రైక్ రేటుతో 443 పరుగులు చేశాడు. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉండగా... నాలుగు ఛేజింగ్ లో వచ్చినవే. ఇంకా ఆరెంజ్ క్యాప్ రేసులో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ టాప్ లో ఉన్నాడు.

## వైభవ్ సూర్యవంశీ మోసం చేశాడా? – వయసు 14 కాదా? – అసలు నిజమిదే!

వైభవ్ సూర్యవంశీ.. ఈ పేరును క్రికెట్ అభిమానులు అస్సలు మరిచిపోలేరు. ఎందుకంటే గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులో 14 ఏళ్ల ఈ బుడ్డోడు.. ఐపీఎల్‌లోనే అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా నిలిచాడు. కేవలం 35 బంతుల్లోనే శతకం బాది.. టీ20ల్లో సెంచరీ చేసిన యంగెస్ట్ క్రికెటర్ గానూ నిలిచాడు. ఇంకా పలు రికార్డును కూడా అందుకున్నాడు.అయితే వైభవ్ బ్యాటింగ్ స్కిల్స్, సిక్సర్ల హిట్టింగ్ చూసి యావత్ క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఇదే సమయంలో పలు అనుమానాలను లేవనెత్తింది. నిజంగానే వైభవ్ వయసు 14 ఏళ్లేనా అన్న ప్రశ్నలు చాలా మంది మదిలో తిరిగాయి. ఎందుకంటే క్రికెట్ ప్రపంచంలో పలువురు ఆటగాళ్లు తమ వయసు దాచి, పట్టుబడినవారు ఉన్నారు. పైగా వైభవ్ స్వరాష్ట్రం అయిన బిహార్ లోని పలువురు క్రికెటర్లు కూడా వయసు దాచి మోసం చేసిన వాళ్లు ఉన్నారు! అందుకే చాలా మందికి వైభవ్ వయసుపై అనుమానం తలెత్తింది. ఈ నేపథ్యంలో వైభవ్ వయసు నిజంగానే 14 ఏళ్లు అని నిరూపించే ఫొటోలను మీ ముందుకు తీసుకొచ్చాం. ఈ పిక్స్ అతడి వయసును నిర్ధారిస్తున్నాయి. మొదటి పిక్.. 2017లో దిగింది. ఆ సమయంలో ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆర్పీఎస్ – కేకేఆర్ మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచుకు తండ్రితో కలిసి





హాజరయ్యాడు వైభవ్. అప్పుడు అతడి వయసు 6 ఏళ్లు. ఇదే విషయాన్ని అప్పటి ఆర్పీఎస్ యజమాని గోయెంకా స్పష్టం చేశారు. ఈ ఫొటోను కూడా ఆయనే పోస్ట్ చేశారు. మరో ఫొటోలో వైభవ్ ఓ ట్రిప్ లో ఉన్నాడు. అప్పుడు అతడి వయసు 9 ఏళ్లు. ఇంకో ఫొటోలో వైభవ్ మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డు పట్టుకుని ఉన్నాడు. ఇది 2022లో దిగింది. అప్పుడు అతడి వయసు 11 ఏళ్లు. ఈ ఫొటోలన్నీ గమనిస్తే అతడి వయసు ఇప్పుడు 14 ఏళ్ల నిజమేనని అర్థమవుతుంది.వైభవ్ సూర్యవంశీ తండ్రి సంజీవ్ సూర్యవంశీ.. తన కొడుకు వయసు గురించి వస్తోన్న ఆరోపణలను ఖండించాడు. బీసీసీఐ అఫీషియల్ గా వైభవ్ కు 8 ఏళ్ల వయసులో బోన్ టెస్ట్ నిర్వహించి వయసు కరెక్టేనని కన్ఫామ్ చేసిందని చెప్పాడు.

## రహానెకు గాయం - ఇప్పుడు అతడి పరిస్థితి ఎలా ఉందంటే?

ఐపీఎల్ 2025లో భాగంగా జరిగిన తాజా కీలక మ్యాచులో కోల్‌కతా నైట్‌రైడర్స్ విజయం సాధించింది. 14 పరుగుల తేడాతో దిల్లీ క్యాపిటల్స్ పై గెలుపొందింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం చేసుకుంది. అయితే విజయోత్సాహంలో ఉన్న కేకేఆర్ కు భారీ ఎదురుదెబ్బ తగలింది! ఆ జట్టు కెప్టెన్ రహానెకు గాయమైంది.దిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచులోనే రహానెకు దెబ్బ తగిలింది. బంతిని ఆపే ప్రయత్నంలో అతడి చేతికి దెబ్బ తాకింది. 12వ ఓవర్ మొదటి బంతికి ఈ సంఘటన చోటు చేసుకుంది. దిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ ఫాఫ్ డుప్లెసిస్ కు యాండ్రూ రసెల్ హాఫ్ వోలీ ఔట్ సైడ్ మీదుగా బంతిని సంధించాడు. దాన్ని ఫాఫ్ డుప్లెసిస్ ముందుకొచ్చి ఎక్స్ ట్రా కవర్ మీదుగా బాదాడు. ఆ బంతినే రహానె ఆపేందుకు ప్రయత్నించాడు. కానీ బాల్ అతడి చేతి వేలికి బలంగా తాకి రక్తం వచ్చింది. బంతి తగలగానే అతడు నొప్పితో విలవిలలాడాడు.దీంతో వెంటనే మైదానంలోకి ఫిజియోలు వచ్చి రహానెను బయటకు తీసుకెళ్లారు. ఆ వెంటనే నరైన్ బాధ్యత తీసుకుని మ్యాచును ముందుకు తీసుకెళ్లాడు. తన(27, 3/29) ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయడంతో మ్యాచును మలుపు తిప్పి జట్టుకు విజయాన్నందించాడు. దిల్లీ క్యాపిటల్స్ పై ఒత్తిడి తీసుకొచ్చి కేకేఆర్ ను గెలిపించాడు.కాగా, ఈ మ్యాచులో నెం.3లో దిగిన రహానె దూకుడు ప్రదర్శన చేశాడు. 14 బంతుల్లో నాలుగు బౌండరీలు, ఓ సిక్స్ సాయంతో 26 పరుగులు చేశాడు. ఆ తర్వాత రఘువంశీ (44; 32 బంతుల్లో 4x4, 6x2), రింకు సింగ్ (36; 25 బంతుల్లో 4x4, 6x1) అద్భుతంగా రాణించారు. అయితే దిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ ఆఖరి ఓవర్లో అద్భుతంగా బౌలింగ్ చేసి కేకేఆర్ ను 204 స్కోరుకు కట్టడి చేశాడు. అయితే మ్యాచ్ అయ్యాక తన చేతికి తగలిన గాయంపై రహానె మాట్లాడాడు. తాను బానే ఉన్నట్లు స్పష్టత ఇచ్చాడు. కానీ మెడికల్ స్టాఫ్ మాత్రం.. పూర్తిగా చెక్ చేశాకే రహానె తర్వాతి మ్యాచులో ఆడాలా వద్దా క్లారిటీ ఇస్తామని తెలిపింది.



## లెజెండరీ షూటింగ్ కోచ్ సన్నీ థామస్ కన్నుమూత




కొట్టాయం: ప్రఖ్యాత షూటింగ్ కోచ్, మాజీ జాతీయ చాంపియన్ సన్నీ థామస్‌కన్నుమూశారు. ఆయన వయసు 83 ఏళ్లు. సన్నీ థామస్ షూటింగ్ జట్టుకు కోచ్‌గా ఉన్న సమయంలో భారత్ అనేక టోర్నీల్లో అత్యద్భుత ప్రదర్శన ఇచ్చింది. కొట్టాయంలోని ఉజావూర్ ఇంట్లో ప్రాణాలు విడిచారు. బ్రేక్ ఫాస్ట్ చేసిన తర్వాత అతనికి స్ట్రోక్ వచ్చినట్లు గుర్తించారు. ఆ సమయంలో ఆయన భార్య జోసమ్మ అక్కడే ఉన్నారు. తండ్రి సన్నీ థామస్ గుండెపోటుతో మృతిచెందినట్లు కొడుకు మనోజ్ సన్నీ పేర్కొన్నాడు.కొట్టాయం జిల్లాలోని తిడనాడ్‌లో సెప్టెంబర్ 26, 191లో ఆయన జన్మించారు. రైఫిల్ షూటింగ్‌లో ఆయన జాతీయ చాంపియన్. అకాడమిక్స్‌లో ఇంగ్లీష్ బోధించేవారు. 1993 నుంచి 2012 వరకు భారత షూటింగ్ బృందానికి కోచ్‌గా చేశారాయన. ఆయన కోచ్‌గా ఉన్న సమయంలో ఇండియా .. ఒలింపిక్స్, వరల్డ్, ఏషియన్ , కామన్‌వెల్త్ గేమ్స్‌లో అనేక పతకాలు సాధించింది. 108 బంగారు, 74 సిల్వర్, 53 కాంస్య పతకాలు సాధించింది. రైఫిల్ 3 పొజిషన్ ఓపెన్ సైట్ ఈవెంట్‌లో నేషనల్ చాంపియన్‌గా నిలిచాడతను.కొట్టాయం రైఫిల్ క్లబ్‌లో అతను షూటింగ్ ప్రారంభించాడు. సన్నీ థామస్ జాతీయ కోచ్‌గా ఉన్న సమయంలో.. అనేక మంది యువ షూటర్లు ఆవిర్భవించారు. 2004 ఏథేన్స్ ఒలింపిక్స్‌లో మేజర్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్(సిల్వర్), 2008లో అభినవ్ బింద్రా(గోల్డ్), 2021 లండన్ ఒలింపిక్స్‌లో విజయ్ కుమార్(సిల్వర్), గగన్ నారంగ్(బ్రాంజ్)లు పతకాలు అందుకున్నారు.

## భారత జట్టు జరిమానా విధించిన ఐసీసీ.. ఇంతకీ ఏం జరిగిందంటే..?

శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు సిరీస్ తొలి మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణం టీమిండియా వుమెన్స్ జట్టుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ జరిమానా విధించింది. ఆదివారం కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. భారత జట్టుకు ఐసీసీ మ్యాచ్ ఫీజులో ఐదు శాతం జరిమానా విధించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 రూల్‌ని ఉల్లంఘించిందని.. నిర్ణీత సమయంలో బౌలింగ్ చేయలేకపోవడంతో మ్యాచ్‌లో ఐదుశాతం జరిమానా విధించనున్నట్లు పేర్కొంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇందుకు అంగీకరించిందని పేర్కొంది. ముక్కోణపు సిరీస్‌లోని రెండు మ్యాచుల్లో భారత జట్టు విజయం సాధించింది. ఆదివారం కొలంబోలో జరిగిన మ్యాచ్‌ను వర్షం కారణంగా 39 ఓవర్లకు కుదించారు.టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన శ్రీలంక మహిళల జట్టు 38.1 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. ఆ తర్వాత భారత జట్టు 29.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 149 పరుగులు చేసి మరో 56 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను నెగ్గింది. ఆఫ్ స్పిన్నర్ రాణా 31 పరుగులకు 3 వికెట్లు తీయగా.. ఎడమచేతి వాటం స్పిన్నర్ చరణిని 26 పరుగులు ఇచ్చి రెండు వికెట్ల పడగొట్టింది. సీనియర్ ఆఫ్ స్పిన్నర్ దీప్తి శర్మ కూడా 5.1 ఓవర్లలో 22 పరుగులకు రెండు వికెట్లు తీసింది. ముక్కోణపు సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను భారత జట్టు 15 పరుగుల తేడాతో ఓడించింది. మంగళవారం కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో ప్రతీకా రావల్ అర్ధ సెంచరీ రాణించడంతో భారత్ 50 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 276 పరుగులు చేసింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌట్ అయింది. తాజ్మిన్ బ్రిట్స్ అత్యధికంగా 109 పరుగులు చేసింది. స్నేహ్ రాణా ఐదు వికెట్లు పడగొట్టగా, అరుంధతి రెడ్డి, శ్రీ చరణి, దీప్తి శర్మకు తలా ఒక వికెట్ దక్కింది.

## స్టన్నింగ్ క్యాచ్ పట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డర్..



న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డర్ దుశమంత చమీరా అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఐపీఎల్(ఎఖఒ)లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో అతను ఆ క్యాచ్ అందుకున్నాడు. కేకేఆర్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌ను మిచెల్ స్టార్క్ వేశాడు. వరుస బంతుల్లో స్టార్క్ వికెట్లను తీసుకున్నాడు. అయితే ఆ ఓవర్ నాలుగో బంతికి అంకుల్ రాయ్ ఓ ఫ్లిక్ షాట్ ఆడాడు. బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్‌లో అతను ఆ షాట్ కొట్‌ఆడు. అయితే డీప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న చమీరా.. కొంత దూరం ముందుకు పరుగెత్తి క్యాచ్‌ను పట్టేశాడు. లంక ప్లేయర్ చమీరా రన్నింగ్‌లోనే ముందు డైవ్ చేశాడు. గాలిలో ముందుకు దూకుతూ స్టన్నింగ్ క్యాచ్ పట్టుకున్నాడు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతున్నది.

## '64 లేనోడు..' - మాజీ క్రికెటర్‌పై మండిపడ్డ కోహ్లీ సోదరుడు

విరాట్ కోహ్లీ సోదరుడు వికాస్ గురించి క్రికెట్ అభిమానులకు తెలిసే ఉంటుంది. అప్పుడప్పుడు కోహ్లీ ఆడే మ్యాచులకు అతడు హాజరవుతుంటాడు. అయితే తాజాగా వికాస్.. భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్‌పై తీవ్ర విమర్శలు చేశాడు. సోషల్ మీడియా వేదికగా అతడికి చురకలు అంటించాడు. ఎందుకంటే?సంజయ్ మంజ్రేకర్.. గత కొద్ది రోజులుగా విరాట్ కోహ్లీని టార్గెట్ చేస్తూ పరోక్షంగా వ్యాఖ్యలు చేస్తోన్న సంగతి తెలిసిందే. కోహ్లీ.. ఐపీఎల్ 2025లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ల జాబితాలో ఉన్నప్పటికీ.. మంజ్రేకర్ ఐపీఎల్ 2025 టాప్ 10 బ్యాటర్ల జాబితాలో కోహ్లీకి చోటు కల్పించలేదు. విరాట్ పేరు లేకుండానే ఇతర ఆటగాళ్ల పేర్లతో జాబితాను పోస్ట్ చేశాడు. ఆ తర్వాత ఆర్సీబీ.. ఒక్కడిపైనే ఆధారపడాల్సిన అవసరం లేదంటూ, ఆ జట్టు విజయాలకు కారణం బౌలర్లని మరో పోస్ట్ పెట్టాడు. ఇంకా ఈ ఐపీఎల్ సీజన్‌లో కోహ్లీ స్ట్రైక్ రేట్‌పై కూడా విమర్శలు చేశాడు.ఈ పోస్టులు అన్నీ సోషల్ మీడియాలో ఇప్పటికే వివాదానికి దారితీశాయి. కోహ్లీ, ఆర్సీబీ అభిమానులంతా సంజయ్ మంజ్రేకర్ పై మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే మళ్లీ.. విరాట్– బుమ్రా మధ్య జరిగే ఫైట్ ను 'బెస్ట్ వర్సెస్ బెస్ట్'గా పరిగణించలేమని అన్నాడు. దీంతో ఇంత వరకు సహనంగా ఉన్న వికాస్.. ఇప్పుడు మంజ్రేకర్ పై మండిపడ్డాడు. వన్డేల్లో 64 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేసిన మంజ్రేకర్... 200+ స్ట్రైక్‌రేట్‌తో సులభంగా పరుగులు చేసేవారిని చులకన చేసి మాట్లాడతాడు అని తిరిగి విమర్శలు చేశాడు.కాగా, కోహ్లీ ఈ సీజన్‌లో ఆడిన పది మ్యాచుల్లో ఏకంగా 6 హాఫ్ సెంచరీలు చేశాడు. 443 పరుగులు చేశాడు. అందులో 39 ఫోర్లు, 13 సిక్సులు ఉన్నాయి. ఆరెంజ్ క్యాప్ లిస్టులో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఆర్సీబీ.. ఆడిన 10 మ్యాచుల్లో ఏడింటిలో విజయం సాధించింది. మూడింటిలో ఓటమి చెందింది. ఆరు విజయలు బయట మైదానంలో నమోదు చేసింది.



# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే (ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమసyలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

కందనవోలు







# హిట్ 3 లైఫ్ లేకుండా చేయకూడదంటే..?



: డైరెక్టర్ గా ఛాన్స్ వచ్చింది అంటే తమలోని టాలెంట్ ని ప్రూవ్ చేసుకోవాలని ప్రతి ఒక్కరు ట్రై చేస్తారు. రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా క్రైం థ్రిల్లర్ తో తన సత్తా చాటాలని చూస్తున్నాడు డైరెక్టర్ శైలేష్ కొలను. అతను చేసిన హిట్ 1, 2 సినిమాలు సక్సెస్ అయ్యాయి. హిట్ యూనివర్స్ లో హిట్ థర్డ్ కేస్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఐతే హిట్ 2 తర్వాత డైరెక్టర్ శైలేష్ విక్టరీ వెంకటేష్ తో సైంధవ్ అనే సినిమా చేశాడు. ఆ సినిమా మీద భారీ అంచనాలు ఉండగా అది కాస్త డిజాస్టర్ అయ్యింది. సంస్కృతం శైలేష్ సైంధవ్ ని ఒక మిషన్ లా కంప్లీట్ చేశాడు. సినిమా టెక్నికల్ గా హై స్టాండర్డ్స్ లో ఉంటుంది. కానీ ఆడియన్స్ కి కావాల్సిన ఎమోషన్ ని పట్టుకోలేకపోయాడు. అందుకే ఆ సినిమా మిస్ ఫైర్ అయ్యింది. ఐతే ఫ్లాప్ పడిన డైరెక్టర్ కి మరో ఛాన్స్ రావడం చాలా కష్టం. కానీ సైంధవ్ ఫ్లాప్ పడ్డా కూడా నాని హిట్ సీక్వెన్స్ కి ఛాన్స్ ఇచ్చాడు. హిట్ 3 సినిమాలో నాని నటించడం కూడా ప్లస్ పాయింటే అని చెప్పొచ్చు. హిట్ 3 సినిమాతో శైలేష్ కచ్చితంగా తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. ఇది అతని కెరీర్ ని డిసైడ్ చేసే సినిమా అని కూడా చెప్పొచ్చు. ఎందుకంటే ఒక డిజాస్టర్ తర్వాత ఎలా లేదన్నా మూడు నాలుగేళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది. కానీ శైలేష్ కి సైంధవ్ ఫ్లాప్ పడినా కూడా వెంటనే నాని హిట్ 3 ఛాన్స్ ఇచ్చాడు. ఐతే హిట్ ఫ్రాంచైజీలో భాగంగా వస్తున్న హిట్ 3 మీద అంచనాలైతే భారీగా ఉన్నాయి. ఈ సినిమా విషయంలో మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. శైలేష్ కూడా హిట్ యూనివర్స్ ని పర్ఫెక్ట్ ప్లానింగ్ తో చేస్తూ వస్తున్నాడు. మరి హిట్ 3 శైలేష్ కి సక్సెస్ అందిస్తుందా. ఆ డైరెక్టర్ మళ్లీ మళ్లీ సినిమాలు తీసేలా పుష్ చేస్తుందా అన్నది చూడాలి. హిట్ 3 కాదు హిట్ ఫ్రాంచైజీలు భారీ ఐడియాలు ఉన్నట్టు తెలుస్తుంది. అంతేకాదు చివరి భాగంలో హిట్ హీరోలంతా కూడా కనిపించేలా శైలేష్ ప్లానింగ్ ఉందని తెలుస్తుంది.

# ఎన్టీఆర్-నీల్ మూవీ మరో క్రేజీ రూమర్‌తో భారీ హైప్



అభిమానులతో పాటు, పాన్ ఇండియా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రశాంత్ నీల్ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయింది. ఇటీవలే ఎన్టీఆర్ షూటింగ్‌లో జాయిన్ అయిన విషయం తెల్సిందే. కర్ణాటకలో భారీ సెట్ నిర్మించిన ప్రశాంత్ నీల్ మెజార్టీ షూటింగ్ పార్ట్‌ను అక్కడే చేయబ ోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో ఒక ప్రత్యేక పాట ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఆ పాట కోసం ప్రముఖ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయని చాలా రోజులుగా సినీ వర్గాల్లో, మీడియా సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. సంస్కృతం నేషనల్ క్రష్ రష్మిక మందన్నను ఎన్టీఆర్-నీల్ మూవీలో భాగం చేసేందుకు గాను ప్రయత్నాలు జరుగ ుతున్నాయని పుకార్లు షికార్లు చేస్తు న్నాయి. శ్రీవల్లిగా రష్మిక మంద నకి వచ్చిన క్రేజ్ ఏంటో అంద రికీ తెలిసి ందే. అలాంటి హీరోయిన్ ఇప్పుడు ఎన్టీఆర్-నీల్ కాంబో మూవీలో నటిం చడం ద్వారా కచ్చిత ంగా సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకా శాలు ఉన్నాయి. అది స్పెషల్ సాంగ్ అయినా కచ్చితంగా ఇప్పటికే ఉన్న అంచనాలు పెంచడం ఖాయం. ఈమధ్య కాలంలో స్టార్ హీరోయిన్స్ ఐటెం సాంగ్స్ మంచి ఆధరణ దక్కి ంచుకుంటున్నాయి. అంతే కాకుండా సినిమాకు అదనపు హైప్‌ను తీసుకు వస్తున్నాయి. అందుకే ఈ సినిమాలో రష్మిక మందన్నతో ఐటెం సాంగ్ చేయించాలని మేకర్స్ భావిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న రష్మిక మందన్న ప్రస్తుతం పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తోంది. అయినా కూడా ప్రశాంత్ నీల్ వంటి స్టార్ దర్శకుడు అడిగితే ఎన్టీఆర్ వంటి సూపర్ స్టార్‌తో కలిసి ఐటెం సాంగ్ చేసేందుకు రష్మిక మందన్న నో చెప్పే అవకాశం లేదని కొందరు అంటున్నారు. ఇప్పటి వరకు ఈ విషయం పుకారుగానే ప్రచారం జరుగుతోంది. మేకర్స్ లో ఆలోచన అనేది లేకుండా ఇలాంటి పుకారు వచ్చే అవకాశం లేదు. కనుక మేకర్స్ ఏదో ఒక సమయంలో ఐటెం సాంగ్‌ను రష్మిక మందన్నతో చేయిస్తే బాగుంటుందని అనుకుని ఉంటారు, మొదలైంది. ఇప్పటి వరకు ఆ విషయమై మేకర్స్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ప్రస్తుతానికి జరుగుతున్న ప్రచారం కారణంగా సినిమాకు మంచి హైప్ క్రియేట్ అవుతుంది. కేజీఎఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. పైగా రష్మిక మందన్న వంటి స్టార్ హీరోయిన్ ఐటెం సాంగ్ చేస్తే అది అదనపు హైప్‌ను క్రియేట్ చేస్తుంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీలో రష్మిక మందన్న ఐటెం సాంగ్ చేయాలని చాలా మంది సినీ అభిమానులు ముఖ్యంగా ఎన్టీఆర్ అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. ఈ విషయమై ఎప్పుడు అధికారిక ప్రకటన వస్తుందో చూడాలి. ఎన్టీఆర్-నీల్ కాంబో మూవీ 2026 సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి

# గీతా ఆర్ట్స్ రేంజ్ పెంచేలా అల్లు అరవింద్ బిగ్ ప్లాన్

తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన నిర్మాణ సంస్థల్లో గీతా ఆర్ట్స్ ఒకటి. ఈ బ్యానర్ ద్వారా ఎన్నో సూపర్ హిట్ సినిమాలు తెలుగు ప్రేక్షకులకు అందాయి. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే దిశగా ముందడుగులు వేస్తున్నారు. గత కొన్నేళ్లుగా కేవలం స్టార్ హీరోలతో మాత్రమే కాదు, యువతర నటులతో కూడిన కొత్త తరహా చిత్రాలపై కూడా దృష్టి పెడుతున్నారు. ఉం2 పిక్చర్స్ పేరుతో మరో విభాగాన్ని ప్రారంభించి, అక్కడ యువ నటులతో వరుసగా సినిమాలు నిర్మిస్తున్నారు. రీసెంట్ గా 'సింగిల్' అనే మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సందర్భంగా అల్లు అరవింద్ పలు ఆసక్తికర కామెంట్స్ చేశారు. శ్రీ విష్ణు హీరోగా నటిస్తున్న ఈ సినిమా మే 9న విడుదలకు సిద్ధమవుతుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అల్లు అరవింద్, గీతా ఆర్ట్స్‌కు సంబంధించి వచ్చే ఐదు సంవత్సరాల ప్రణాళిక ఇప్పటికే సిద్ధమైందని స్పష్టం చేశారు. సంస్కృతం ఎలాంటి గందరగోళం లేకుండా, క్లియర్ గైడ్‌లైన్‌తో సంస్థ ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ ఈవెంట్ సందర్భంగా ఇటీవల వినిపించిన ఓ పుకారుకు ముగింపు పలికారు. బన్నీ వాసు గీతా కంపౌండ్ నుంచి బయటకు వెళ్లిపోతున్నారని వచ్చిన వార్తలపై స్పందిస్తూ, అల్లు అరవింద్ స్పష్టం చేశారు. "బన్నీ వాసు, నా కోడలు విద్యా కొప్పినీడి ఇద్దరూ గీతా ఆర్ట్స్‌కు రెండు కళ్ళు లాంటి వారు. వాళ్లిద్దరిని విడిగా ఊహించలేం," అంటూ ఫేక్ రూమర్స్ చెక్ పెట్టారు. ఇందులో ఆయన గీతా టీమ్‌పై ఉన్న నమ్మకాన్ని చూపించారు. వద్ద బోయపాటి శ్రీను లాంటి దర్శకులకు అడ్వాన్స్‌లు ఇచ్చారని, రానున్న రోజుల్లో పెద్ద బడ్జెట్ ప్రాజెక్టులతో పాటు మీడియం రేంజ్ సినిమాలూ లైన్‌లో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన దర్శకులతో పాటు, కొత్త దర్శకులను అవకాశాలు ఇవ్వాలని అల్లు అరవింద్ నిర్ణయించారు. ఈ వ్యూహంతోనే సంస్థ మరింత విస్తృతమైన నిర్మాణ బాధ్యతలు చేపట్టనుంది. 'సింగిల్' ట్రైలర్‌కు వచ్చిన స్పందనను చూసిన అల్లు అరవింద్ చాలా సంతోషంగా ఉన్నారు. సినిమాను మిగిలిన ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతకు కనెక్ట్ అయ్యేలా రూపొందించిన విధానం నచ్చినట్లు తెలుస్తోంది. అలాంటి మంచి సినిమాలకు బాసటగా నిలిచే గీతా ఆర్ట్స్ వ్యూహాత్మక ప్రణాళికతో, రాబోయే రోజుల్లో కూడా మినిమమ్ గ్యారెంటీ బ్యానర్‌గా నిలిచే అవకాశముంది.





# సతీ సమేతంగా సూపర్ స్టార్

తమిళ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్ తాజాగా ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డును అందుకునేందుకు గాను అజిత్ కుటుంబంతో కలిసి ఢిల్లీ వెళ్లారు. భార్య షాలినితో పాటు ఇద్దరు పిల్లలతో అజిత్ చెన్నై ఎయిర్ పోర్ట్‌లో కనిపించాడు. ఆ సమయంలో తీసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. అజిత్ స్టైలిష్ లుక్‌కి అంతా ఫిదా అయ్యారు. సాధారణంగా మాసిన గడ్డం, తెల్ల జుట్టు ఉండే అజిత్ ఈసారి చాలా స్పెషల్ గా ఇరవై ఏళ్లు తగ్గి మరీ కనిపించాడు అంటూ అభిమానులు ఆ ఫోటోలను తెగ షేర్ చేశారు. అభిమానులతో పాటు నెటిజన్స్ నుంచి ఆ ఫోటోలకు మంచి స్పందన వచ్చిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ సమయంలో లేదా ఏదైనా ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న సమయంలో అజిత్ చాలా సింపుల్‌గా, ఓల్డ్ లుక్‌లో కనిపిస్తూ ఉంటాడు. కానీ ఈసారి మాత్రం ఆయన స్టైలిష్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్ అందుకునేందుకు గాను గతంలో ఎప్పుడూ లేని విధంగా స్టైలిష్ లుక్‌తో బయట అజిత్ కుమార్ కనిపించారు. అవార్డు వేడుక తర్వాత అజిత్ భార్య షాలినితో తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాతో షేర్ చేశారు. షాలిని ఈ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. ఆకట్టుకునే విధంగా ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. సాదారణంగానే అజిత్ ఏదైనా ఫోటో సోషల్ మీడియాలో షేర్ అయితే తెగ ట్రెండ్ కావడం మనం చూస్తూ ఉంటాం. అలాంటి ఇలా స్టైలిష్ లుక్‌లో కనిపించడంతో పాటు, అంతకు మించి అన్నట్లుగా షాలిని మేడంతో ఉండటంతో అభిమానులు ఫోటోలను నిమిషాల వ్యవదిలోనే వైరల్ చేశారు. అజిత్, షాలిని ఫోటోలు ఎప్పుడు వచ్చినా వైరల్ అవుతూ ఉ ంటాయి. తాజాగా మరోసారి ఈ ఫోటోలతో ఈ స్టార్ కపుల్ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే అజిత్ కుమార్ చాలా అరుదుగా మాత్రమే ఇలా షాలినితో కలిసి సమయం గడుపుతూ ఉంటారు. తాజాగా ఢిల్లీకి ఫ్యామిలీతో వెళ్లడంతో ఇలా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు.' బ్లాక్ అండ్ బ్లాక్ సూట్‌లో అజిత్ లుక్ అదిరి పోయింది, ఆయనకు ఏమాత్రం తగ్గకుండా షాలిని చీర కట్టు సైతం చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరిదీ అద్భుతమైన జోడీ అంటూ చాలా మంది అంటూ ఉంటారు. మరోసారి ఇది నిరూపితం అయ్యింది. ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అజిత్ తాజాగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ వారు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో నిర్మించారు. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.200 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. అజిత్ కొత్త సినిమాను సైతం అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలోనే చేసే విధంగా ప్లాన్ చేస్తున్నాడట. ఆ విషయమై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.



EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED UTTEJITHA PRINTERS, 46 801/U2, BUDHAWARAPETA, KURNOOL- 518 003. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, 518002, A.P. REG : APTEL/RNI/2019/77460